GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 26 -11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




- సర్పంచ్ ఎన్నికల వేడి మొదలు
- జిల్లాలో 482 పంచాయతీలు, 4,110 వార్డుల్లో ఎన్నికల సందడి
- మూడు దశల్లో పోలింగ్, 4,110 పోలింగ్ స్టేషన్లు
- గ్రామాల్లో రాజకీయ వేడి మళ్లీ మొదలు

# మోగిన ఎన్నికల నగారా

2లో

# రాష్ట్రంలోనే మొట్టమొదటి సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్

- రెండు మూడు రోజుల్లో ప్లాంటు ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి
- మందమర్రి సింగరేణి సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు
- ఏడాదికి 90 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్ సద్వినియోగం
- సుమారు 70 లక్షల రూపాయల వరకు ఆదా
- ట్రయల్ రన్ విజయవంతం కావడంతో సింగరేణి వ్యాప్తంగా
- బీఈఎస్ఎస్ ల ఏర్పాటుకు సన్నద్ధం : సీఎండీ ఎన్.బలరామ్

2లో

### ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇలాకాలో

# డాక్టర్ల ఇష్టారాజ్యం

- విధులకు హాజరు కాకుండానే హాజరు రిజిస్టర్ లో సంతకాలు
- ఆయుర్వేద డాక్టర్ చైతన్య రెడ్డి తీరు..! ఆమె రూటే సపరేటు..!!
- వారానికి ఒక సారి విధులు..! నెల మొత్తం హాజరు..!!
- సిబ్బంది వంతుల వారిగా డ్యూటీ, ఒకరు వచ్చిన రోజు మరొకరు రారు
- ఇక వైద్యులు లేకా, రోగులు రాక మందులు మౌనం పాటిస్తున్నాయి
- దౌల్తాబాద్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలకు పట్టిన దుస్థితి
- ప్రజలకు ఉపయోగపడని ఈ ఆయుర్వేద ఆసుపత్రి ప్రభుత్వానికి భారం
- మాజీ ఎమ్మెల్యే అండతో విధులకు డుమ్మా కొడుతుందనేది బహిరంగ రహస్యం




5లో

# మోగిన ఎన్నికల నగారా

: తెలంగాణలో గ్రామ పంచాయతీల 2వ సాధారణ ఎన్నికలకు మంగళవారం నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఈసారి కూడా ఎన్నికలు గతంలో లాగానే మూడు దశల్లో జరగనున్నాయి. ఈ నెల 27 నుండి మొదటి విడత ఎన్నికల ప్రక్రియ మొదలవ్వగా.. డిసెంబర్ 17 న చివరి దశ ఎన్నికలు ముగియనున్నాయి. దీంతో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సందడి మొదలైంది. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సన్నాహాలు వేగంగా పెరుగుతున్నాయి. జిల్లాలో మొత్తం 18 మండలాలు, 482 గ్రామాలు, 4,110 వార్డులు ఉండగా, పోలింగ్ నిర్వహణ కోసం 4,110 పోలింగ్ స్టేషన్లు సిద్ధం చేస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో మొత్తం జనాభా 6,35,872. అందులో గ్రామీణ ఓటర్లు 5,56,780 మంది నమోదు కాగా, వారిలో పురుషులు 2,73,694, మహిళలు 2,83,062, ఇతరులు 24 ఉన్నారు. ఈసారి మహిళ ఓటర్లు ఎక్కువగా ఉండటంతో గ్రామీణ పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని సున్నిత%-%అతి సున్నిత గ్రామాలకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు, వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలు, అదనపు సిబ్బంది వంటి చర్యలను జిల్లా ఎన్నికల శాఖ చేపట్టింది. మండలాల వారీగా రవాణా, బ్యాలెట్ బాక్సుల పంపిణీ, పోలింగ్ పార్టీలు తరలింపు

## మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి షెడ్యూల్

### అనుబంధము 1 : రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025

| | 1వ దశ | 2వ దశ | 3వ దశ |
|---|---|---|---|
| ఎన్నికల నోటీసు జారీ | 27.11.2025 | 30.11.2025 | 03.12.2025 |
| ఓటర్ల జాబితా ప్రదర్శన | 27.11.2025 | 30.11.2025 | 03.12.2025 |
| నామినేషన్ల చివరి తేదీ | 29.11.2025 | 02.12.2025 (సా 5 గం) | 05.12.2025 (సా 5 గం) |
| నామినేషన్ల పరిశీలన | 30.11.2025 | 03.12.2025 | 06.12.2025 |
| చెల్లుబాటు జాబితా | 30.11.2025 | 03.12.2025 | 06.12.2025 సా. 5 తరువాత |
| అప్పీళ్లకు చివరి తేదీ | 01.12.2025 | 04.12.2025 | 07.12.2025 |
| అప్పీళ్ల పరిష్కారం | 02.12.2025 | 05.12.2025 | 08.12.2025 |
| నామినేషన్ ఉపసంహరణ | 03.12.2025 | 06.12.2025 | 09.12.2025 (మ 3 గం) |
| పోటీ అభ్యర్థుల జాబితా విడుదల | | 03.12.2025 | 06.12.2025 09.12.2025 |
| పోలింగ్ తేదీ | 11.12.2025 | 4.12.2025 | 17.12.2025 (ఉ 7- మ 1 గం) |
| ఓట్ల లెక్కింపు | 11.12.2025 ( | 14.12.2025 | 17.12.2025 (మ 2 గం నుండి) |

# రాష్ట్రంలోనే మొట్టమొదటి సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించనున్నారు. పునరుత్పాదక విద్యుత్తు పెంపుదల కోసం ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న విశేషమైన కృషిలో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియాలో గల తన 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు అనుబంధంగా ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) ను ఇటీవల ఏర్పాటు చేసింది. ఇది ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన ప్రయోగాత్మక ప్లాంట్. దీనిని రెండు మూడు రోజుల్లో ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**బీఈఎస్ఎస్ ఎందుకు? ఉపయోగం ఏమిటి?**

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే తన ఏరియాల్లో 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ఇవి సమర్థంగా పనిచేస్తూ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ విధంగా ఉత్పత్తి చేసే విద్యుత్తును తెలంగాణ ట్రాన్స్ కో గ్రిడ్ ద్వారా అనుసంధానం చేసి సరఫరా చేస్తున్నారు. అయితే సింగరేణిలో డిమాండ్ లేని సమయాల్లో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్ ను గ్రిడ్కు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది. ఇలా మిగిలిపోయిన సోలార్ విద్యుత్తును పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ద్వారా నిల్వ చేసి గరిష్ట విద్యుత్ వినియోగం ఉండే సమయం లో కంపెనీ అవసరాలకు వినియోగించడం జరుగుతుంది. సాంకేతికపరంగా బీఈఎస్ఎస్ అత్యాధునికమైన సోలార్ విద్యుత్తు నిల్వ మరియు పొదుపు వ్యవస్థగా పేర్కొనవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం వారు త్వరలో పెద్ద ఎత్తున సుమారు 250 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో మందమర్రిలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ ఒక తొలి అడుగుగా భావించవచ్చు. సుమారు 2.73 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ వలన సింగరేణి సంస్థ ఏడాదికి సుమారుగా వినియోగించబడని 9.1 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకుంటూ 70 లక్షల రూపాయల వరకు ఆదా చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో అనేక సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఉన్నప్పటికీ తొలిసారిగా బీఈఎస్ఎస్ ఏర్పాటు చేసే అవకాశం తమకు కల్పించినందుకు సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు లకు తమ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో సింగరేణి వ్యాప్తంగా అనువైన చోట్ల ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.




# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెత్తనం!

**మంచిర్యాల (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల నగరంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొంతమంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆధిపత్యం రోజురోజుకు పెరుగుతోంది.ఏ ఏజెన్సీ ద్వారా వీరిని నియమించారో ప్రజలకు స్పష్టత లేకుండా ఉండటం, అధికారులు కూడా ఈ వ్యవహారంపై నిశ్శబ్దంగా ఉండటం స్థానికులలో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది.ప్రభుత్వ ఉద్యోగులపై కూడా వీరు అజమాయిషీ చెలాయిస్తున్నారని, పనుల కోసం వచ్చే ప్రజలతో మొక్కు బడిగా సమాధానాలు ఇస్తున్నారని.సాధారణ ప్రజల నుంచి ప్రారంభించి, సర్టిఫికెట్‌లు, రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్ల వరకు ఈ అవుట్‌సోర్సింగ్ సిబ్బంది 'ఒక్కటే మాట%ౌ% ఒక్కటే నిర్ణయం' అన్నట్లు వ్యవహరిస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కొంతమంది ఉద్యోగులు"డాక్యుమెంట్ పని ఏదైనా కావాలంటే మొట్టమొదట వీరి గడపే తట్టాల్సి వస్తోంది.అసలు ప్రభుత్వ సిబ్బంది ఉన్నారా లేక వీరే వ్యవహారాన్ని నడుపుతున్నారా అన్న సందేహం కలుగుతోంది" అని ప్రజలు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా,ఈ వ్యవహారంపై జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ,పర్యవేక్షణ పూర్తిగా లోపిస్తున్నట్టు కనిపించడం ప్రజల్లో అసంతృప్తి రేపుతోంది.అధికారి స్థాయి నుంచి స్పందన లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మత్స్య కార్మికులకు అండగా ప్రజాప్రభుత్వం

**తొర్రూరు, నవంబర్ (క్రైమ్ మిర్రర్):** మత్స్యకారులకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.తొర్రూరు మండలంలోని అమ్మాపురం పెద్ద చెరువులో మత్స్యశాఖ 100 రాయితీతో ఉచిత చేప పిల్లలను మంగళవారం టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మత్స్యశాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు,అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్ రేడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని చెరువులలో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.



# ప్రజాపోరాటాలలో భూపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**చౌటుప్పల్.నవంబర్ 25. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మాజీ సర్పంచ్, సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి మరణం కమ్యూనిస్ట్ ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం చౌటుప్పల్ లో చింతల భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన కలిసి పరామర్శించారు. చింతల భూపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... చౌటుప్పల్ ప్రాంతంలో ఓ గొప్ప వామపక్ష నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, భూపాల్ రెడ్డి పోరాటం ఈ ప్రాంతంలో ఎంతోమందికి స్ఫూర్తినిచ్చిందని, రైతాంగానికి పిలాయిపల్లి కాల్వ ద్వారా సాగునీరు కోసం అనేక దఫాలుగా ఉద్యమాన్ని నిర్వహించి సాగునీరు సాధించడంలో భూపాల్ రెడ్డి క్రియాశీలకమైన పాత్ర వహించారని అన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కారం చూపడంలో ముందుచూపుతో వ్యవహరించే వారని,చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. సిపిఎం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ చౌటుప్పల్ ప్రాంతంలో అగ్రశ్రేణి నాయకుడుగా



ఎదగడం జరిగిందని ఆయన అడుగుజాడల్లో అనేక మంది యువత పార్టీలోకి వచ్చారని, భూపాల్ రెడ్డి ఆశయ సాధన కోసం వామపక్షలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్గు కృష్ణారెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, బండారు నరసింహ, ఎండి పాషా, గోశిక కరుణాకర్, కొండూరు వెంకటేష్, దండ అరుణ్,ఉడుత రామలింగం, రొండి నరసింహ, టంగుటూరు రాములు,బద్దుల సుధాకర్ , బోయ మంకులు, దాసరి కృష్ణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లో వోల్టేజ్ నివారణకు కృషి: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ నవంబర్ 25 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: నియోజకవర్గంలో అన్ని గ్రామాల ప్రజలు రైతులకు విద్యుత్ కష్టాలు పడకూడదని ఉద్దేశంతో లో వోల్టేజ్ నివారణకు కృషి చేస్తునని కోదాడ శాసనసభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో 2.59 కోట్ల రూపాయల నిధులతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ స్థానిక నాయకులు విద్యుత్ అధికారులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు గ్రామాలలో ప్రజలు విద్యుత్తు కష్టాలు పడకూడదనే ఉద్దేశంతో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి విద్యుత్ సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు రైతులు కరెంటు కష్టాలు పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులను కేటాయించి రైతులను ప్రజలను ఆదుకుంటుందని తెలిపారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో కోట్ల రూపాయల నిధులతో కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు మహిళలకుఉచిత బస్సు, ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి అన్ని వర్గాలప ప్రజలను ఆదుకుంటుందని తెలిపారు ఈ



కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ తాసిల్దార్ వాజిద్ అలీ డిసిసి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, బాల్ రెడ్డి విద్యుత్ డి ఈ, ఏ ఈ, విద్యుత్ అధికారులు,కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్రెడ్డి, ఇర్ల నరసింహారెడ్డి, శెట్టి విజయభాస్కర్ ,బాబురావు, వెంకటనారాయణ ,సుందర్రావు, మల్లెల బ్రహ్మయ్య మండలపు శేషు, ఈదుల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రైతులు గోడాములను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందిబీ పద్మావతి రెడ్డి**

**కోదాడ నవంబర్ 25 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి సమక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో 38.50 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గోదాములను స్థానిక నాయకులు అధికారులతోకలిసి ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యములను గోదాములలో నిల్వ ఉంచుకొని ప్రభుత్వం నిర్మించిన గోదాములను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో నిధులను మంజూరు చేసి గుడిబండ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంట్, ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మహిళలకు మహిళా శక్తి ఇందిరమ్మ సీరియల్ పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మహిళలకు అనేక



సమక్షేమ పథకాలు అందజేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు పిఏసిఎస్ చైర్మన్ ఓరిగంటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించినఈ కార్యక్రమంలో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ,ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, ఇర్ల నరసింహ రెడ్డి, జిల్లా సహకార శాఖ ఆఫీసర్ పాల్వాయి ప్రవీణ్ కుమార్ ఏఆర్ పద్మజ కోదాడ ఎం డి సి సి బ్యాంక్ మేనేజర్ కృష్ణ, నాగిరెడ్డి ,ఎస్ కే ఖాజామియా ,ఎండి రఫీ, ఎండి బాహూద్దన్ ,హసన్ హాలీ. తదితరులు పాల్గొన్నారు



# కాళేశ్వరం ప్రెస్ క్లబ్ -2 నూతన కార్యవర్గం ఎన్నిక

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:**మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కోరుకొప్పుల సదాశివ్, ఉపాధ్యక్షులుగా తోట చంద్రశేఖర్, రెవెల్లి రాకేష్, ప్రధాన కార్యదర్శిగా మేకల మహేష్, సహాయ కార్యదర్శులుగా కోంద్ర తిరుపతి గౌడ్, రెవెల్లి రాజబాబు, రెవెల్లి సంతోష్ కుమార్, కోశాధికారిగా రెవెల్లి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా కొండగొర్ల సంతోష్, తాళ్లపల్లి రాజశేఖర్ లను ఎన్నుకున్నారు. సభ్యులు నిట్టూరి నగేష్, కావేరి రామకృష్ణ, గాడిచర్ల కిషన్ లు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి బాధ్యతారహిత్యం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ప్రభుత్వ వైఖరి బాధ్యతారాహిత్యం. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు అన్నారు స్థానిక పెన్షనర్స్ భవన్లో జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 30 సంవత్సరములు పైగా ప్రభుత్వ రంగానికి సేవలు అందించి ఉద్యోగ విరమణ అనంతరం న్యాయబద్ధంగా రావలసిన ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ కేవలం పెన్షన్ మాత్రమే ప్రతినెలా ఇస్తూ మిగిలిన అన్ని ప్రయోజనాలను విడుదల చేయకుండా వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ విధానాలకు స్థానిక ఎన్నికలలో చేదు అనుభవాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు గతంలో రిటైర్డ్ ఉద్యోగులంతా సహకరించాలని కానీ నేడు పెన్షనర్ల సహకారంతో బాధ్యతలు చేపట్టిన ప్రస్తుత ప్రభుత్వం వారిని తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నదని ప్రభుత్వ వైఖరి పట్ల పెన్షనర్లందరూ విసిగి వేసారి ఉన్నారని దాని ప్రభావం స్థానిక ఎన్నికలలో పడకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులను చర్చలకు పిలిచి పరిష్కారం కోసం వెంటనే కృషి ప్రారంభించాలని వారన్నారు. జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకటనారాయణ ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచందర్రావు పి సాంబశివరావు ఆర్ దుర్గాదేవి జిల్లా నాయకులు టీ జనార్దన్ ఎస్ ఉపేందర్ రావు సుగుణ రాజేంద్రన్ జానయ్య కాజా మొయినుద్దీన్ వజ్జా శ్రీనివాసరావు సి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప భక్తులకు అన్నదానం మహాదానం:మొగుదాల రమేష్ గౌడ్



**చౌటుప్పల్. నవంబర్ 25. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో మంగళవారం మొగుదాల రమేష్ గౌడ్ కూతురు హర్షిని జన్మదినోత్సవ సందర్భంగా మోగదాల సహిత రమేష్ గౌడ్ లు అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం తమ కుటుంబ సభ్యుల అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి,ఉప్పు ఆంజనేయులు, పెదగొని రమేష్ గౌడ్, సుక్క సుదర్శన్, మలిగే శీను, తిరందాస్ జగన్నాథం, కుంటల శశికాంత్, పల్చం రాజేష్, పాశం కృష్ణ,బోరెం శ్రవణ్ కుమార్ రెడ్డి, కేతరాజు మహేష్, కొండమడుగు శ్రవణ్, పెంబర్ల గణేష్, అమృతం అశోక్, అల్లి కృష్ణ,మంద విజయ్ రెడ్డి,ముమ్మడి నవీన్,జాజుల శివ, తేజేశ్వర్, ఉప్పు సాయి దుర్గ, జోగేందర్ పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేయూత

- నిరుపేద కుటుంబానికి చేయూత అభినందనీయం
- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్. నవంబర్ 25. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి చెందిన రాచకొండ సంతోష్ చారి ఇటీవల మృతి చెందారు. నిరుపేదైన సంతోష్ చారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచి ఆర్థికంగా చేయూతనందించారు. దాతల సహాయంతో జమైన 1,20,435 రూపాయలలో 1లక్ష రూపాయలను పిల్లల పేరు మీద బ్యాంక్ లో డిపాజిట్ చేసి డిపాజిట్ బాండ్,మిగితా 20,435 రూపాయల నగదును చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి స్థానిక మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం కుటుబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ..మానవ సేవే మాధవసేవ అని, గ్రామం లోని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పేద కుటుంబానికి అంతా ఒకటై చేయూతనందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ కొయ్యాడ సైదులు గౌడ్, నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, గుండె బోయిన రవికుమార్ యాదవ్, పాశం శ్రీనివాస్, రాచకొండ వేణు కుమార్,ఉదరి వెంకటేష్ మహాజన్,గోపన బోయిన మహేష్ యాదవ్, బద్రి బాలరాజు, ఎర్ర శంకర్, దోమాటి దయాకర్ రెడ్డి, పాశం రాజేష్, కడుపు ఉపేందర్ , గొడుగు లింగస్వామి,గంటీల యాదయ్య, ఎర్ర శ్రీధర్,సంతోష్ చారి క్లాస్ మెంట్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## సర్దార్ 150 వ జయంతి సందర్భంగా యూనిట్ మార్చ్






**కోదాడ నవంబర్ 25 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: జాతీయ సమైక్యత, దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిదని జాతీయ స్థాయిలో జరిగే యూనిటీ మార్చ్ లో కూడా పాల్గొనాలని అని కోదాడ డిఎస్పీ మామిళ్ళ శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ప్రజలలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించేందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా జిల్లా యంత్రాంగం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కోదాడ జడ్పీ హెచ్ ఎస్ మైదానంలో ఏర్పాటు చేసిన "సర్దార్ 150 యూనిట్ మార్చ్" ను ఆయన ప్రారంభించారు. పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎం ఈ ఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం ద్వారా విక్షిత్ భారత్ ఏ2047 లక్ష్యాన్ని సాధించావచ్చని తెలిపారు. అలాగే జిల్లా యువజన అధికారి, మై భారత్ కో ఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ యువత ఆలోచనల ను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనిట్ మార్చ్ కు హాజరైన వెంకటేష్,నామినేటెడ్ ఇంచార్జ్ మన్మథరెడ్డి, వి శ్రీనివాసులు, %గ్లానూ% ఉపాధ్యాయులు,విద్యార్థులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆత్మనిర్భర్ భారత్ ప్రమాణం విద్యార్థులతో చేయించారు యూనిట్ మార్చ్ ZPHS బాయ్స్ నుండి బయలుదేరి రంగా థియేటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కళశాల ప్రిన్సిపాల్ గాంధీ, మై భారత్ స్టాఫ్ నాయక్,మధు, సంపత్, సైదవాలి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటీ స్కాన్ యంత్రం

- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియూ గండ్ర సత్యనారాయణ రావు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి:** జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు జిల్లా ప్రజల ఆకాంక్ష అని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రూ.3.40 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అధునాతన సిటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జిల్లాతో పాటు పొరుగున ఉన్న సిరొంచ ప్రాంతం నుండి కూడా ప్రజలు వైద్య సేవల కోసం ఇక్కడికి వస్తున్నారని, ఏదేని ప్రమాదం జరిగితే ప్రజలు వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు సిటీ స్కాన్ సేవలకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. ఇప్పటి వరకు సిటీ స్కాన్ పరీక్షల కోసం ప్రజలు వరంగల్, హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ అవసరం పూర్తిగా తీరిందన్నారు. జిల్లా ఆసుపత్రిలోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఆసుపత్రిలో ఇప్పటికే వెంటిలేటర్లు, సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామని, త్వరలో ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రికి 203 పోస్టులు మంజూరు చేయించామని, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి కూడా కృషి చేస్తున్నామన్నారు. గతంలో నెలకు 50 నుండి 100 వరకు



మాత్రమే ప్రసవాలు జరిగేవని, నేడు అవి 800 వరకు పెరిగాయని తెలిపారు. అన్ని విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, ఇంకా అవసరమైన వైద్యుల నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈసీఐఎల్ సీఎస్ఆర్ నిధులతో సీమెన్స్ సంస్థ ద్వారా అత్యాధునిక సిటీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రజలు స్కానింగ్ సేవల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా ఆసుపత్రిలోనే నాణ్యమైన సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రాజేంద్ర ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ కష్టార్జితం మీ డబ్బు మీ నిర్ణయం మన మాంగళ్య జ్యువలరీతోనే సాధ్యం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల వైరా రోడ్లో మాంగళ్య జ్యువెలర్స్ ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రోప్రైటర్ రాజేష్ కుమార్ ఉష మాట్లాడుతూ ఖమ్మం గత 12 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం మీకు ఆనందాన్ని నింపే విధంగా ప్రపంచ ప్రఖ్యాత గాంచిన కంపెనీలచే మీకు నచ్చిన మెచ్చిన ఆభరణాలను తయారుచేసి నూరుశాతం ఆల్ మార్క్ జ్యువలరీ ఇవ్వబడును తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా



మరియు మన గతాన్ని మర్చిపోకుండా ఉండే విధంగా అనుభవంతులు తో చేయించి మీకు మరియు మీ కుటుంబ సభ్యుల కన్న బంగారు కలలను అనుగుణంగా బంగారు ఆభరణాలు మన మాంగళ్య జ్యువెలరీలో అందుబాటులో కలవు దీనికి మీ అందరి ఆధర అభిమానాలు మా మీద ఉంచాలని కోరారు ఈ కార్యక్రమంలో బంధువులు నాయకులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు



## పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఈనెల 28, 29 తేదీల్లో కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి డి ఎస్ యు జిల్లా మహాసభల సందర్భంగా విద్యార్థులకు క్రీడా, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు పి డి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పి డి ఎస్ యు జిల్లా మహాసభల సందర్భంగా పాఠశాలలు, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు, భారత రాజ్యాంగం అనే అంశం పైన వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నవంబర్ 29న జరిగే మహాసభ కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని చెప్పారు. పాఠశాలలు కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంతోష్ కోరారు. సమావేశంలో విద్యార్థి నాయకులు గణేష్, శివ, విశాంత్, తదితరులు ఉన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పిటిసి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో మంగళవారం మద్దిమడుగు జయరాం స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ ఇరుముడి కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీరామచంద్రుడికి నమ్మిన బంటు హనుమాన్ అని.. ఆయన మాల ధరించి భక్తి భావాన్ని చాటుకోవాలని తెలిపారు. హనుమంతుడికి శ్రీరాముడు తప్ప వేరే ధ్యాస లేదని అలాగే హనుమాన్ మాల వేసిన వాళ్లకు భక్తి భావం తప్ప వేరే ధ్యాస ఉండకూడదని తెలిపారు. మండలం తో పాటు ప్రతినిత్యం భక్తి భావంలో మునిగి తేలాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరయ్య, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు కృష్ణయ్య, శ్రీనివాస్, రాజా గోపాల్ కళ్యాణ్, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు నాయకులు పాల్గొన్నారు.



# ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఇలాకాలో డాక్టర్ల ఇష్టారాజ్యం



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 25:** ఆమె ఒక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు. ఆమె పేరు చెబితేనే ఆసుపత్రి సిబ్బందికి హడల్. ఆమె ఎప్పుడు డ్యూటికి వస్తుందో ఎప్పుడు వెతుందో ఆమెకే తెలువదు. వారానికి ఒక సారి విధులకు హాజరయ్యి నెల మొత్తానికి హాజరు వేసుకుంటుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ ఆసుపత్రిలో మొత్తం ముగ్గురే ముగ్గురు సిబ్బంది. ఒకరు డాక్టర్ చైతణ్య రెడ్డి మరో ఇద్దరు సిబ్బంది. వంతుల వారిగా డ్యూటికి వస్తారు. ఒకరు వచ్చిన రోజు మరొకరు రారు. డాక్టర్ చైతణ్య రెడ్డి వచ్చిన రోజు మధ్యాహ్నం వరకు ఉండి వెళ్లిపోతారని విమర్శలు ఉన్నాయి. ఇదెక్కడ అంటారా..? అదేనండి సాక్షాత్తు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఏడాది క్రితం ప్రాంభించిన సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలంలోని దౌల్తాబాద్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పరిస్థితి. ఈ ఆసుపత్రికి ఆయుర్వేద వైద్యం కొరకు రోగులు రారు. వచ్చినా వైద్యురాలు అందుబాటులో ఉండరు. ఇక వైద్యులు లేకా..?, రోగులు రాక మందులు మౌనం పాటిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. మరి ప్రభుత్వం నుండి వచ్చే నిల్వ ఉన్న మందులను ఏమి చేస్తున్నారు..? ఎవరికి ఇస్తున్నారు తేలాల్సి ఉంది ఎక్స్పైరీ అవుతున్నాయా..? లేదా చెత్తలో పడేస్తున్నారా..? వారికే తెలువాలీ. అయితే ఈ డాక్టర్ గతంలో కూడ విధులకు హాజరు కాకుండానే హాజరు రిజిస్టర్ లొ సంతకాలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ డాక్టర్ ఒక మాజీ ఎమ్మెల్యే కి చుట్టమని తెలిసింది. ఆయన అండ చూసుకొని ఈ మె ఈ విదంగా విధులకు డుమ్మా కొడుతుందనేది బహిరంగ రహస్యం. ప్రతినెలా విధులకు రాకున్నా లక్ష ల రూపాయల వేతనాలు మాత్రం వీరి అకౌంట్ లొ పడాల్సిందే. ప్రజలకు మాత్రం ఈ ఆయుర్వేద వైద్య శాలతో రవ్వంత కూడ ఉపయోగం లేదు అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ప్రజలకు ఉపయోగపడని ఈ ఆయుర్వేద ఆసుపత్రి వల్ల ప్రభుత్వానికి భారం, నిధుల దుర్వినియోగం తప్ప ఎలాంటి ఉపయోగం లేదని స్థానికులు అంటున్నారు. ఈ ఆసుపత్రికి ఈ పోస్టింగ్ అవసరమా..? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఈ ఆయుర్వేద ఆసుపత్రి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**16వ వార్డు నీళ్లలో మునిగి ఉన్న ఇళ్లను పరిశీలించిన కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి**

**చౌటుప్పల్. నవంబర్ 25. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణము నందలి తంగడపల్లి రోడ్డు చెరుకు బావి ఏరియా, సబ్ స్టేషన్ వెనకాల ఎర్రకుంట పూర్తిగా నిండి ఉండటంతో పరిసర ప్రాంతాలలో ఇండ్లు నడవడానికి వీలు లేకుండా పూర్తిగా నీటితో మునిగి ఉన్నాయని గుర్తించి నీట మునిగిన ఇండ్లలో నీటిని తొలగించుటకై మున్సిపల్ కమిషనర్ మంగళవారం మున్సిపల్ సిబ్బందితో తిరిగి సమస్యకు పరిష్కార దిశగా పనులు మొదలు పెట్టించారు. నీట మునిగిన ఇండ్లు బయటపడాలంటే సర్వీస్ రోడ్డు దగ్గర మోరీని చేసి పైప్ లైన్ వేయవలసిందిగా సిబ్బందికి ఆదేశించారు. సర్వేనెంబర్ 171 కస్తూరిబా పాఠశాల ఎదురుగా ఉన్న ఇండోర్ స్టేడియం యొక్క కంచ ఏర్పాటు పనులను పరిశీలించారు. మల్లికార్జున స్కూల్ వద్ద కల్వర్టు ద్వారా వచ్చే కాలువ ,పెద్ద కాలువ నిర్మాణ పనులను గూర్చి సిబ్బందితో చర్చించి, కాలువలో వరదలకు వచ్చి చేరిన ఇసుకను తొలగించాల్సిందిగా సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, వాడా ఆఫీసర్ పవన్ కుమార్ ,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్లు సునీల్,సంతోష్, బిల్ కలెక్టర్ ఉపేందర్, జవాన్లు నరసింహ,అంజయ్య సిబ్బంది పాల్గొన్నారు.






# జీపీవోల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బండి శ్రీ నివాస్

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** గ్రామపాలన అధికారుల అసోసియేషన్ (జీపీవో) రాష్ట్ర కార్యదర్శిగా భూపాలపల్లి మండలం జంగేడు గ్రామ పాలన అధికారి బండి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్లో జీపీవోల రాష్ట్రస్థాయి సమావేశం ఐకాస చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నూతన రాష్ట్ర కమిటీని నియమించారు.



# రిజర్వేషన్ల పేరుతో బీసీ లను మోసం చేసిన ప్రభుత్వాలు

మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లను మోసం చేసిందని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీల అమలులో విఫలమయ్యాయని దుయ్యబట్టారు. జీవో నెంబర్ 9 ద్వార బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి, జీవో నెంబర్ 46 ద్వార బీసీలను నట్టేట ముంచడంతో పాటు అసలు రిజర్వేషన్ కు ఎసరు వచ్చిందన్నారు. 2024 జనాభా లెక్కల ప్రకారం, గత ప్రభుత్వం మాదిరిగానే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రభుత్వం 23 శాతం బీసీలకు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 15 శా తం, ఎస్టీలకు 12 శాతం, మిగిలిన శాతం మహిళ, జనరల్ కు కేటాయించడం జరిగిందని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామ పంచాయతీలు ఉండగా, 133 ఎస్టీలకు, 86 ఎస్సీలకు, బీసీలకు 61, జనరల్ కు 181 స్థానాలు కేటాయించడం జరిగిందన్నారు. సగ భాగం ఉన్న బీసీలకు నాగర్ కర్నూల్లో 61 సర్పంచ్ స్థానాలు కల్పించడం ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలో 158 సర్పంచ్ స్థానాలకు గాను బీసీలకు 20 స్థానాలు కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు తుంగలో తొక్కి, పాత రిజర్వేషన్ 23 శాతం అని చెప్పి ఇవ్వకుండ, 13 శాతానికి కుదించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగభాగమైన బీసీలను అనగదొక్కే కుట్ర నడుస్తుందని, ఇందుకు నిదర్శనం ఈ రిజర్వేషన్లు అని ఆయన ఆరోపించారు. డెడికేషన్ కమిషన్ ప్రకారం రిజర్వేషన్లు కల్పించామని చెపుతున్న ప్రభుత్వం ఈ రిజర్వేషన్లపై ఉన్న అనుమానాన్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మ్యానిపేస్టోను ఎందుకు అమలు పర్చలేదని, చట్ట బద్ధత కల్పించ కుండ జీవో నెంబర్ 9 ఎందుకు తీసుకొచ్చిరని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లాలేదని, పార్లమెంట్లో 42 శాతం బీసీబిల్లు అమలుపై ఎందుకు చర్చించలేదని, రాజ్యాంగం సవరించి, 9 షెడ్యూల్లో బీసీ బిల్లును ఎం దుకు చేర్చలేదని, లోక్సభలో ప్రయివేట్ మెంబర్ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టలేదని ఆయన పలు ప్రశ్నలను ప్రభుత్వాలకు సందించారు. బీసీల పట్ల ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని, ఇందుకు నిదర్శనం బీసీ నాయకత్వం ప్రభుత్వాలు ఇచ్చిన పదువులు తీసుకొని కాలయాపన చేస్తూ, బీసీలను మోసం చేస్తున్నాయని ఎముక జంగయ్య ధ్వజమెత్తారు. ఇలాగే ఉంటే భవిష్యత్లో బీసీల బ్రతుకు అంధకారమైవుతోందని, ఈ విషయాన్ని బీసీ మేధావులు, నాయకులు, బీసీలు గుర్తించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్ కి వినతి పత్రం అందజేసిన దళిత సంఘాల సభ్యులు..

క్రైమ్ మిర్రర్ 25(వికారాబాద్ జిల్లా ప్రతినిధి): నవంబర్ 26న 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించి భవిష్యత్తు తరాలకు అంబేద్కర్ చేసిన కృషిని తెలియజేయాల్సిన అవసరం ఉందని మంగళవారం జిల్లా కలెక్టర్ కి, జిల్లా విద్యాధికారికి అంబేద్కర్ దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ పరిషత్తులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ ముసాయిదా డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు సమర్పించి 76 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా భారత రాజ్యాంగం రూపొందించడానికి అంబేద్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని వారు గుర్తు చేశారు. రాజ్యాంగం ఆమోదించబడిన చారిత్రాత్మక రోజును మనం స్మరించుకోవాలని, రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యానికి పునాది, మన హక్కులకు రక్షణ, మరియు న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలకు ప్రతిబింబం. రాజ్యాంగం ఆమోదం 1949 నవంబర్ 26న, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిందని ఈ రాజ్యాంగం న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ మరియు



సోదరభావం వంటి ప్రాథమిక విలువలకు పునాది వేస్తుందని ఈ విషయాలు ప్రతీ పాఠశాల లో విద్యార్థుల కు బోధించే విదంగా, రాజ్యాంగ పీఠిక ను ప్రతి పాఠశాల లో చదివించే విదంగా చూడాలని కోరారు. రాజ్యాంగ దినోత్సవాన్ని దళిత వాడలు దళిత సంఘ నాయకులు ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించుకోవాలని వారు పిలుపునిచ్చారు. వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి లో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉదయం 9 గంటలకు రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక తరాన్ని ప్రభావితం చేసేదే గ్రంథాలయం

భీం హ్యాండ్ ఫౌండేషన్ అధ్యక్షులు శంకర్.

గంగ్యాడ పాఠశాలలో పౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు.

క్రైమ్ మిర్రర్ 25 వికారాబాద్ జిల్లా ప్రతినిధి:పుస్తకం ఒక వ్యక్తి జీవితాన్ని మారిస్తే.. గ్రంథాలయం ఒక తరాన్ని ప్రభావితం చేస్తుందని భీం హ్యాండ్ ఫౌండేషన్ అధ్యక్షులు శంకర్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని గంగ్యాడ గ్రామంలోని జిల్లా పరిష్కాత్ పాఠశాలలో భీం హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్రంథాలయం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, గ్రంథాలయం సమాజానికి రెండు కళ్ల లాంటివన్నారు.విద్యార్థుల వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొన్నప్పుడే వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు.అనంతరం బీజేపీ వికారాబాద్ జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు గాలయ్య మాట్లాడుతూ బాలల వికాసానికి పుస్తకాలు ఎంతో మేలు చేస్తాయి.విజ్ఞానం పొం దాలంటే ఇలాంటి గ్రంథాలయతోనే సాధ్యమన్నారు.విద్యార్థులు లైబ్రరీని చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



# ఆడపడుచుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం..

మాజీ సర్పంచ్ వడ్డే రాములు

ఆర్కతలలో ఇందిరమ్మ చీరలు పంపిణీ



క్రైమ్ మిర్రర్ 25 (వికారాబాద్ జిల్లా ప్రతినిధి): మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో ప్రభుత్వం ద్వారా వచ్చిన ఇందిరమ్మ చీరలను మాజీ సర్పంచ్ వడ్డే రాములు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకే ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు అత్యున్నత నాణ్యతతో ఉన్నాయని, అందుకే మహిళలు వాటిని మెచ్చుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తలారి యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ సంగారెడ్డి,మాజీ సర్పంచ్ రాములు,నవాబుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్,సీనియర్ నాయకులు వెంకటరెడ్డి,రాములు,మాజీ వార్డ్ మెంబర్ భాగయ్య,వెంకటయ్య,మల్లయ్య,తలారి దేవయ్య,నర్సిములు,వడ్ల కాలప్ప,డ్వాక్రా మహిళా శోభారాణి,మహిళా మండల సమాఖ్య అధ్యక్షులు మమత,గ్రామ అధ్యక్షురాలు మంజుల,వివో నాగమణి, కార్యదర్శి వసుంధర, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర కీలకం

తుర్కయంజాల్, నవంబర్ 25: హరిత, స్థిరమైన భవిష్యత్తే ధ్యేయంగా పర్యావరణ పరిరక్షణకు సెయింట్ పాల్స్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ ముందుకొచ్చింది. తుర్కయంజాల్లో ఈసీజీ ఫౌండేషన్తో కలిసి సెయింట్ పాల్స్ కాలేజీ యాజమాన్యం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. 2వేల మందికి పైగా విద్యార్థులు, 200మంది అధ్యాపకులు, ఈసీజీ వాలంటీర్లు కలిసి 10వేలకు పైగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ డా.లక్ష్మీకాంతం, బ్రిటిష డిప్యూటీ హై కమిషనర్ గారెట్ విన్ ఓవెన్, రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా, ఐఎఫ్ఎస్ డా.బి.ప్రభాకర్, ప్రొ. డా.జీవీ ప్రకాశ్, ప్రిన్సిపల్ డా.కిరణ్మయి, సెంట్ కాలేజీ డైరెక్టర్లు రాఘవరెడ్డి, సుధీర్ కొట్ల మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతమైందని అన్నారు. పర్యావరణ పరిరక్షణను బలోపేతం చేయడం, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో సెయింట్ కాలేజీ ముందడుగు వేసిందని కొనియాడారు. పర్యావరణ సంరక్షణలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని వక్తలు సూచించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బూర్గు కృష్ణారెడ్డి




**చౌటుప్పల్. నవంబర్ 25. క్రైమ్ మిర్రర్ :** రానున్న స్థానిక ఎన్నికలలో పోటీ చేసిన అన్ని చోట్ల సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని, సిపిఎం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం చౌటుప్పల మండల కమిటీ సమావేశం కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బూర్గు కృష్ణా రెడ్డి హాజరై మాట్లాడుతూ.. మండలంలోనీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని, పార్టీ మండల నాయకత్వం శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు, ప్రజలు అత్యధిక స్థానాలను గెలిపించాలని మండల ప్రజలను కోరారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఎర్ర జెండా ఎర్రజెండా నాయకత్వాన అనేక ప్రజా పోరాటాలను నిర్వహించినట్లు తెలిపారు. ఐదు సంవత్సరాలు ఎంపీపీగా, 25 సంవత్సరాలు సింగిల్ విండో చైర్మన్ గా నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కు ఉన్నదని గుర్తు చేశారు. అమరజీవి కందాల రంగారెడ్డి, తిరందాసు గోపి, రోడ అంజయ్య, చింతల భూపాల్ రెడ్డి ల నాయకత్వంలో చౌటుప్పల్ మండలంలో పార్టీని బలోపేతం చేసిన ఘనత సిపిఎం పార్టీదని తెలిపారు. కందాల రంగారెడ్డి తిరందాసు గోపి రోడ్డ అంజయ్య చింతల భూపాల్ రెడ్డి ల స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకుపోవాలని సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్,బోయ యాదయ్య,మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్,ఆదిమూలం నందీశ్వర్, పల్లె మధు కృష్ణ, పొట్ట శ్రీనివాస్, బోదాస్ వెంకటేష్, కొండే శ్రీశైలం, ఎల్లమల్ల సంజీవ, కొంతం సుశీల, చెరుకు లక్ష్మమ్మ, రోడ్డ సోని పాల్గొన్నారు.

# గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల సందడి

- బరిలో దిగేందుకు సిద్ధమంటున్న ఎన్ఆర్ఐ
- ప్రజాసేవకు అంకితమవుతా: సంతోష్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25:** తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల హడావుడి స్టార్టయింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది. ఎన్నికల బరిలో నిలిచేందుకు యువత ఉత్సాహం చూపుతోంది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు ఎవరికివారు పైస్థాయిలో పైరవీలు చేస్తున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ తరపున బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు తామూ సిద్ధమంటున్నారు ఎన్ఆర్ఐలు.

ఇబ్రహీంపట్నం మొదటి నుంచి రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతం. ఈ నియోజకవర్గంలోని దాదాపు అన్ని గ్రామాల్లోనూ రాజకీయ అవగాహన కలిగిన యువత ఉంది. ఇబ్రహీంపట్నం మండలంలోని పోల్కంపల్లి, తులేకలాన్, పోచారం, ముకునూరు, ఎలిమినేడు, కప్పాడు, ఉప్పరిగూడెం వంటి గ్రామాలు రాజకీయ చైతన్యానికి ప్రతీకలు. ముఖ్యంగా పోల్కంపల్లి గ్రామం కమ్యూనిస్టుల ఖిల్లాగా ఉంది. ఇలాంటి గ్రామం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు సిద్ధమని ముందుకొస్తున్నారు ఓ ఎన్ఆర్ఐ.

**పోటీకి సిద్ధమంటున్న ఎన్ఆర్ఐ సంతోష్ రెడ్డి**

సర్పంచ్ ఎన్నికల కోసం ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్లలో పోల్కంపల్లి గ్రామం జనరల్‌కు కేటాయించారు. ఇదే మంచి అవకాశంగా భావించిన ఎన్ఆర్ఐ కొమ్మిడి సంతోష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసేందుకు సిద్ధమవుతున్నారు. సుమారు పదేళ్ల పాటు ఆస్ట్రేలియాలో పనిచేశారు సంతోష్‌రెడ్డి. ప్రజాసేవే లక్ష్యంగా సొంత ప్రాంతానికి తిరిగి వచ్చారు. రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుంచి రావడం సంతోష్ రెడ్డికి కలిసి వచ్చే అంశంగా చెబుతున్నారు స్థానికులు. ఒక బాబాయి మండల స్థాయి నాయకుడు, మరో బాబాయి ఉప సర్పంచ్, తల్లి వార్డు మెంబర్‌గా పనిచేయడం సంతోష్ రెడ్డికి రాజకీయంగా తిరుగులేకుండా ఉంది. అంతే కాకుండా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి అత్యంత ఆప్తుడిగా ఉన్నారాయన. రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డికి సన్నిహితుడిగా ఉండటం వల్ల సంతోష్ రెడ్డికి సర్పంచ్ టికెట్ రావడం ఖాయంగా కన్పిస్తోంది. రాష్ట్రంలో అలాగే ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం సంతోష్ రెడ్డి గెలుపునకు కలిసొచ్చేలా కనబడుతోంది. ఆర్థికంగా కూడా బలంగా ఉండటం ఆయనకు మరో ప్లస్ పాయింట్. అయితే, పోల్కంపల్లి గ్రామంలో కమ్యూనిస్టులు, బీఆర్ఎస్ పార్టీలు బలంగా ఉన్నాయి. ముఖ్యంగా సీపీఎం నుంచి బలమైన అభ్యర్థి బరిలోకి దిగే అవకాశం ఉంది. వీరిని తట్టుకొని నిలబడి, ప్రజాక్షేత్రంలో పనిచేయాలన్న ధృఢ సంకల్పంతో ఉన్నారు సంతోష్ రెడ్డి. ఎమ్మెల్యే రంగారెడ్డి, రాంరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తానంటున్నారాయన.

# ఎర్రజెండా పండగకు తరలిరండి

**తుర్కయంజాల్, నవంబర్ 25:** ఎర్రజెండా పార్టీ వందేళ్ల పండగను ఘనంగా నిర్వహించుకోవాలని రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి పిలుపునిచ్చారు. భారత గడ్డపై ఎర్రజెండా అడుగుపెట్టి 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదిభట్లలో కరపత్రాలు పంపిణీ చేసి, పోస్టర్లను అతికించారు. మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలంతో ఎర్రజెండా ఇండియాలో నిలబడగలిగిందని అన్నారు. ఎర్రజెండా వందేళ్ల పండగలో ప్రతి ఒక్క కార్యకర్త పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పండగ వాతావరణాన్ని తీసుకొచ్చి, ఎర్రజెండా వీరుల త్యాగాలను తెలియజెప్పాలన్నారు. త్యాగధనుల పోరాట స్ఫూర్తిని ప్రజల్లో రగిలించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఎం.బాలయ్య, ఎస్కే ముజీబ్, బి.నిర్మల, సీపీఐ నాయకులు ఆర్. అండాలు, అంజమ్మ, పద్మ, సత్తమ్మ, ఫర్వీన్, సోని, రాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్‌లో భూకబ్జాకు యత్నం

- అడ్డుకున్న బాధితులు, కాసేపు ఉద్రిక్తత



**తుర్కయంజాల్, నవంబర్ 25:** తుర్కయంజాల్‌లోని సర్వే నెంబర్ 159లోని తమ భూమిని భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని బాధిత మహిళలు ఆరోపించారు. సర్వే నెంబర్ 159లో తమ తాతల కాలం నుంచి ఈ భూమిని సాగు చేసుకుంటున్నామన్నారు. సర్వే నెంబర్ 159లోని భూమిలో మంగళవారం రోజున కడీలు పాతేందుకు భాస్కర్ రెడ్డి యత్నించారు. దీన్ని బాధిత రైతులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. రంగప్రవేశం చేసిన పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం మళ్లీ కడీలు పాతేందుకు యత్నించిన వ్యక్తులను మహిళలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు మాట్లాడుతూ తమ భర్తలను పోలీసులు తీసుకెళ్లడం బాధాకరమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా 159 సర్వే నెంబర్‌లోని భూమి తమ పేర్లపై ఉందని తెలిపారు. ఈ భూమిలో ఎలాంటి నాలా కన్వర్షన్ జరగలేదన్నారు. ఇప్పుడు కబ్జాకు యత్నిస్తున్న భాస్కర్ రెడ్డి 240 గజాల భూమి తనదని చెబుతుండటం హాస్యాస్పదమన్నారు. ప్లాటింగ్ జరగని భూమిలో ఆయనకు ఎలా ప్లాటు ఉందో చెప్పాలని అన్నారు. సర్వే నెంబర్ 159, సర్వేనెంబర్ 201 పక్కపక్కనే ఉంటాయని, రెండింట్లో సర్వే చేయాలని సూచించారు. అప్పుడు భూమి ఎవరిదైతే వారు తీసుకుందామని తెలిపారు. అయితే, ఈ భూమి విషయంలో పోలీసులు కబ్జాదారులవైపు కొమ్ముకాయడం దారుణమని అన్నారు. సివిల్ మ్యాటర్‌లో పోలీసులు తలదూర్చడమేంటని బాధిత మహిళలు ప్రశ్నించారు.

# మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకే ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాం

- మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 25(క్రైమ్ మిర్రర్):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల చిమిర్యాల గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మహిళలకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి వి.ఓ.ఏ లలిత ఆధ్వర్యంలో గ్రామంలోని ఆడపిల్లలకు చీరలను పంపిని చేయండి జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకే ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు అత్యున్నత నాణ్యతతో ఉన్నాయని, అందుకే మహిళలు వాటిని మెచ్చుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘబంధం అధ్యక్షురాలు సుర్వి అనిత, మోగుదాల నరేష్, సుర్వి నరేష్, సుర్వి ముత్యాలు, బత్తుల బాలయ్య, ఎర్పుల నర్సింహా, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ సిద్ధం

ఆర్ అంజయ్య చారి సిపిఐ మంగళవారం నాంపల్లి మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కార్యవర్గ సమావేశం పల్లె సైదులు సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి హాజరై మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలు 2025 డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాదిమందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, మన భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ, నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, సీతారామ ప్రాజెక్టు, అలుపెరుగని పోరాటం సిపిఐ పార్టీ చేసింది, డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ బహిరంగ సభకు నాంపల్లి మండలం వివిధ గ్రామాలను వేలాది మంది తరలిరావాలని అన్నారు. సిపిఐ పార్టీ గ్రామ శాఖ సమావేశాలు జరిపి సభ్యత్వం




పునరుద్ధరణ డిసెంబర్ 15 వరకు పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదన బోయిన రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి నేతాళ్ళ రాజు, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, నేరళ్ళ సైదులు, దండిగ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రకటించిన పంచాయతీ రిజర్వేషన్లు తక్షణమే రద్దు చేయాలి

**స్టేషన్ఘన్పూర్ బీసీ జేఏసీ నేతల డిమాండ్ :** జనగామ జిల్లా : నవంబర్ 25(క్రైమ్ మిర్రర్): స్టేషన్ఘన్పూర్ మండలంలో ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన నిర్ణయించారు ప్రభుత్వం బీసీలకు పంచాయతీ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని బీసీలను నమ్మించి పనిచేయని జీవోలు ఇచ్చి గౌరవ కోర్టు ఆదేశాల మేరకు 50% మించకూడదని అనే విషయాన్ని సాకుగా చూపించి బీసీలకు గత ప్రభుత్వం ఇచ్చిన బీసీలకు 27% రిజర్వేషన్ కూడా ఇవ్వకుండా 16 శాతం మాత్రమే ఇచ్చి బీసీలను మరొక్కసారి మోసం చేసే ప్రయత్నం జరుగుతుంది కావున బీసీ లందరూ ఆలోచించాలి ఆలోచించాలిమండలంలో ఉన్న 15 గ్రామపంచాయతీ లకు గాను బీసీలకు అన్యాయం జరిగింది ఒకటి బీసీ జనరల్ గా ఒకటి బీసీ మహిళగా ప్రకటించినారు 15 గ్రామపంచాయతీలు ఉన్న మండలంలో బీసీలకు కేవలం రెండు కేటాయించడం ఈ బీసీలకు చేసిన అన్యాయంగా పరిగణించడం జరుగుతుంది తక్షణమే ఈ రిజర్వేషన్ రద్దుచేసి న్యాయబద్ధంగా బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ



కన్వీనర్ గట్టు రమేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు జనగామ జిల్లా గడ్డం రాజు గౌడ్,నియోజకవర్గ బీసీ జేఏసీ కో కన్వీనర్లు పెసరు సారయ్య ముదిరాజ్,పొన్న శ్రీనివాస్ జేఏసీ,గట్టు శ్రీనివాస్ గౌడ్, మేకల మల్లేష్ యాదవ్, పులి శ్రీనివాస్ గౌడ్,గట్టు శివ, ఇల్లందుల రాజు,బోద్దున రవి నేత తదితరులు పాలుగోన్నారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ఆపద సమయంలో నిరుపేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డితో కలిసి 16 మంది లబ్ధిదారులకు 6లక్షల2 వేల రూపాయల చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు,డిసిసి కార్యదర్శి గుగులోత్ కృష్ణా నాయక్ , మండల సేవాదళ్ అధ్యక్షులు నెల్లుట్ల మహేష్ , మండల నాయకులు మేడపల్లి అశోక్ యువజన కాంగ్రెస్ నాయకులు మూడ్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బంజారా సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

- బంజారా జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జరుపుల శివ నాయక్

**దేవరకొండ టౌన్ నవంబర్ 25 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** బంజారా (లంబాడి) సామాజిక వర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలోకి రాష్ట్ర హెూం శాఖ మంత్రిగా చోటు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బంజారా జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జరిపుల శివ నాయక్ సవాల్ విసిరారు.. లేని యెడల రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రమంత లంబాడి తండాలలో కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పి మా యొక్క తండాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచు అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడిస్తామని అన్నారు.



అలాగే మన తండా మన రాజ్యం అనే నినాదంతో లంబాడి ప్రజలు ముందుకు సాగాలని బంజారా జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జరుపుల శివ నాయక్ తెలంగాణ రాష్ట్ర లంబాడి ప్రజలకు కోరినారు..

# అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించిన - వదనం శేఖర్- రజిని దంపతులు



**సంస్థాన్ నారాయణపూరం,నవంబర్ 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం కేంద్రం కేంద్రం లో హరి హరి పుత్ర అయ్యప్ప దేవాలయం లో అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించిన వదనం శేఖర్- రజిని దంపతులు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ స్వాములు, అన్న సంతర్పణ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ దాసరి లేపాక్షి

- మలక్పేట యశోద హాస్పిటల్ లో గర్భిణీకి అరుదైన చికిత్స

**మలక్పేట్ , నవంబర్ 25 (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** హైద్రాబాద్లోని మలక్పేట యశోద హాస్పిటల్లో గర్భిణీకి అరుదైన చికిత్స చేసి తల్లీ బిడ్డల ప్రాణాలు రక్షించినట్టు సీనియర్ గైనకాలజిస్ట్ లేపాక్షి దాసరి తెలిపారు. ఆమె మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండకు చెందిన ఊర్మిళ అనే గర్భిణీ ప్లాసెంటా అక్రెటా కేసుతో యశోద ఆస్పత్రికి వస్తే ఆమె సీనియర్ వైద్యులైన గైనకాలిజిస్టులతో పాటు యూరాలజీ, అనస్థీషియా సహకారంతో ఇద్దరికి ఎలాంటి అపాయం లేకుండా శస్త్ర చికిత్స చేసి సఫలమైనట్లు తెలిపారు. ఐవీఎఫ్ ద్వారా గర్భం దరించిన సదరు మహిళ ప్లాసెంటా ప్రీవియా, అక్రెటా, ప్రీ గెస్టేషనల్ డయాబెటిస్, హైపోథైరాయిడిజం, హైపర్ టెన్షన్తో హాస్పటల్కు వచ్చినట్లు తెలిపారు. అయితే ఆమెకు ప్లాసెంటా అక్రెటాతో పాటు కడుపులో టీబీ కారణంగా ద్వారా బిగుసుకుపోయి కొయ్యబారిపోవటంతో శస్త్ర చికిత్స మాకు సవాలుగా మారినట్లు తెలిపారు. అయితే ఆ సమయంలో అయితే పరీక్షల్లో ఎలక్టివ్ ఎల్ఎస్సీఎస్ చేస్తే ప్లాసెంటా పూర్తిగా అతుక్కోని పోయి ఉండటం వల్ల సబ్టోటల్ సిజేరియన్ హిస్ట్రక్టమీ చేసి గర్భాశయాన్ని సైతం తొలగించినట్లు తెలిపారు. ప్లాసెంటా అక్రెటా ఉన్నప్పుడు రక్తస్రావం ఎక్కువగా అవుతుందని, ఫ్రొజెన్ పెల్విన్ ఉన్నప్పటికి సకాలంలో హైరిస్క్ చేసి శస్త్ర చికిత్స చేయటం వల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా సత్ఫలితాన్ని ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో లక్ష్మణ్ శ్రీకాంత్, వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

